RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 204 | ఆగస్టు 25 మంగళవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 204 | August 25 Tuesday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ భూముల వేలం ఆపకపోతే ఉద్యమం.ఈటల రాజేందర్ 2

## అనంతపురంలో
# ఘోర ప్రమాదం




**అనంతపురం జనసంఘర్షణ** జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున భయంకరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పామిడి మండలం పొగరూరు సమీపంలోని హైదరాబాద్ -- బెంగళూరు జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న లారీ మరియు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి ఒకదానినొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ తీవ్రతకు రెండు వాహనాలు బ్రిడ్జి కల్వర్టు పైనుంచి ఒక్కసారిగా కిందపడిపోయాయి. ప్రమాద సమయంలో ప్రైవేట్ బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.కల్వర్టు కిందపడిన వాహనాలు:ఢీకొన్న తీవ్రతకు లారీ, బస్సు రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టు పైనుంచి కిందపడ్డాయి. ప్రమాదాన్ని గమనించిన తోటి వాహనదారులు, స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. 18 మందికి తీవ్ర గాయాలు:ఈ దుర్ఘటనలో బస్సులోని ప్రయాణికుల్లో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు లారీ మరియు బస్సు డ్రైవర్లను సురక్షితంగా బయటకు తీశారు. బస్సు డ్రైవర్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు:సమాచారం అందుకున్న పామిడి పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. గాయపడిన క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణం:అతివేగం మరియు తెల్లవారుజామున నిద్రమత్తే ఈ ఘోర ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎయిర్‌పోర్టు నిర్మాణ తమ జాబితాలో లేదు..



**అమరావతి జనసంఘర్షణ** ంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కడప, తిరుపతి జిల్లాల సరిహద్దుల్లో ఉన్న శ్రీసిటీ వద్ద తమిళనాడు రాజధాని చెన్నై అవసరాల కోసం ఎయిర్‌పోర్టు నిర్మిస్తారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి ముగింపు పలికారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో విమానాశ్రయం నిర్మించే ఆలోచన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లేదని ఆయన తేల్చి చెప్పారు. నెటిజన్ చేసిన ట్వీట్‌కు మంత్రి లోకేష్ స్పందిస్తూ, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం మరియు రాష్ట్రంలోని 3 ఆర్థిక మండళ్ళ (ఎకనమిక్ రీజియన్లు) అభివృద్ధి వంటి ఎన్నో కీలక ప్రాధాన్యతలు తమ ముందు ఉన్నాయని, అందువల్ల శ్రీసిటీ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన తమ ప్రణాళికల జాబితాలోనే లేదని స్పష్టం చేశారు. చెన్నై నగరానికి రెండో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మించేందుకు గతంలో తమిళనాడులోని డిఎమ్‌కే ప్రభుత్వం పరందూర్ సమీపంలో ఒక భారీ ప్రాజెక్టుకు ప్రణాళిక రూపొందించగా, తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సి. జోసెఫ్ విజయ్ దానిని రద్దు చేశారు. ఆ ప్రాజెక్టు వల్ల రైతులకు, భూములకు తీవ్ర నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో ఆయన దానిని పక్కన పెట్టి ప్రత్యామ్నాయ ప్రాంతాల అన్వేషణకు ఆదేశించారు.

# కొండాసురేఖ అంశంపై ఎవరు మాట్లాడొదు

## సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



**హైదరాబాద్ జనసంఘర్షణ** తెలంగాణలో మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమావేశం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కొండా సురేఖ అంశంపై ఇకపై పార్టీ నేతలందరూ మౌనంగా ఉండాలని, ఈ విషయమై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని ఆయన స్పష్టమైన ఆదేశాలు జూశారు. సురేఖ అంశాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని తేల్చిచెప్పారు. మీడియా సమావేశాలపై హెచ్చరికలు

మీడియా సమావేశాల్లో లేదా ఇంటర్వ్యూలలో జర్నలిస్టులు ఈ అంశంపై ఎంతగా ప్రశ్నించినా, తాను ఎలాంటి చర్చకు తావివ్వబోనని సీఎం స్పష్టం చేశారు. పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ కమిటీ తగిన చర్యలు తీసుకుంటుందని గతంలోనే స్పష్టం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా మరోసారి గుర్తుచేశారు.

సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

ఈ సమావేశంలో కేవలం రాజకీయ పరిణామాలపైనే కాకుండా రాబోయే శాసనసభ సమావేశాల నిర్వహణపై కూడా చర్చించారు. రాష్ట్రంలో సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి నేతలకు వెల్లడించారు. శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రభుత్వ పరంగా ప్రవేశపెట్టాల్సిన

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మిస్తే బంగారు ఉంగరం




**చెన్నై జనసంఘర్షణ** తమిళనాడు ప్రభుత్వం నవజాత శిశువుల సంక్షేమం కోసం ఒక బృహత్తర సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. 'తాయ్ మామన్ తంగ మోతిరం' పేరుతో తీసుకొచ్చిన ఈ ప్రత్యేక పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే ప్రతీ చిన్నారికి 1 గ్రాము బరువు ఉండే 22 క్యారెట్ల (916 హాల్‌మార్క్) బంగారు ఉంగరాన్ని బహుమతిగా అందజేయనున్నారు. ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి సి.ఎన్. అన్నాదురై జయంతి సందర్భంగా సెప్టెంబరు 15వ తేదీన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. అర్హత: 2026 జూన్ 22వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన ప్రతి నవజాత శిశువుకు ఈ పథకం వర్తిస్తుంది. తొలి విడత కొనుగోలు: జూన్ 22 నుండి సెప్టెంబరు 15 వరకు (నాలుగు నెలల వ్యవధిలో) జన్మించిన శిశువుల కోసం మొత్తం 1,28,499 బంగారు ఉంగరాలను సేకరించేందుకు తమిళనాడు మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ ద్వారా గ్లోబల్ టెండర్లను నిర్వహించారు. టెండర్ దక్కించుకున్న దిగ్గజ ఆభరణాల సంస్థలు

ప్రభుత్వం నిర్వహించిన ఈ గ్లోబల్ టెండర్లలో ప్రముఖ స్వర్ణాభరణాల సంస్థలు పోటీపడ్డాయి. ఉంగరం బంగారం ధర కాకుండా, దాని తయారీ మజూరీ ఖర్చుకు బిడ్ దాఖలు చేయాలని నిబంధన విధించారు.ఒక్క పైసా మజూరీ బిడ్: ప్రముఖ సంస్థ జోయాలుక్కాస్ ఒక్కో ఉంగరం తయారీ మజూరీగా కేవలం '0.01㸦 (ఒక్క పైసా) మాత్రమే పేర్కొంటూ అత్యల్ప బిడ్ దాఖలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది.కల్యాణ్

# 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' రద్దు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
అమెరికా జాతీయ భద్రతా శాఖ అంతర్జాతీయ విద్యార్థుల వీసా నిబంధనలలో తీసుకువస్తున్న మార్పుల నేపథ్యంలో ఝుతీఝుతీస తన విదేశీ విద్యార్థులు మరియు పరిశోధకులను అప్రమత్తం చేసింది. సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త మార్గదర్శకాల కారణంగా, విదేశీ ప్రయాణాల్లో ఉన్నవారు సెప్టెంబర్ 15 నాటికే తిరిగి అమెరికాకు చేరుకోవాలని సూచించింది. 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' రద్దు: ఇప్పటివరకు విద్యార్థులు కోర్సు పూర్తయ్యే వరకు నిర్దిష్ట కాలమితి లేకుండా అమెరికాలో ఉండేందుకు వీలు కల్పిస్తున్న ' విధానాన్ని రద్దు చేస్తున్నారు.

గరిష్ఠంగా 4 ఏళ్ల పరిమితి: కొత్త విధానం ప్రకారం F-1, J-1 వీసాదారుల x-94 ఫారమ్‌పై గరిష్ఠంగా 4 ఏళ్ల కాలపరిమితి లేదా కోర్సు ముగింపు తేదీతో కూడిన నిర్దిష్ట గడువును నమోదు చేస్తారు.

సెప్టెంబర్ 15 డెడ్‌లైన్ ప్రాధాన్యత:
ఇప్పటికే అమెరికాలో ఉన్న విద్యార్థులకు కొత్త నిబంధనల నుంచి కొంత మినహాయింపు లభిస్తుంది. అయితే, సెప్టెంబర్ 15 తర్వాత దేశం వెలుపలకు వెళ్ళి తిరిగి అమెరికాలో ప్రవేశిస్తే, వారికి పూర్తిస్థాయిలో నూతన 4 ఏళ్ల పరిమితి నిబంధనలే వర్తిస్తాయి.

అనుమతి తప్పనిసరి: 4 ఏళ్లకు పైబడి సమయం పట్టే డాక్టోరల్ పరిశోధన కోర్సుల విద్యార్థులు గడువు పొడిగింపు కోసం నేరుగా యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గేస్ పీరియడ్ కుదింపు: కోర్సు పూర్తయిన తర్వాత దేశంలో ఉండేందుకు ఇచ్చే గ్రేస్ పీరియడ్ సమయాన్ని కూడా కొత్త నిబంధనలకు అనుగుణంగా తగ్గించనున్నారు.

## రాకేష్ జైస్వాల్ ఆధ్వర్యంలో శ్రీశైలం తీర్థయాత్ర



**జాంబాగ్ :**
జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ప్రతి సంవత్సరం తన సొంత ఖర్చులతో 51 మందికి తగ్గకుండా భక్తులను తీర్థయాత్రలకు తీసుకెళ్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.ఇందులో భాగంగా ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి తీర్థయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా రాకేష్ జైస్వాల్తో పాటు నర్సింగ్ ఠాకూర్, బాబు రాజ్, కె. సురేష్, రామచందర్ యాదవ్, రవి జైస్వాల్, శరత్, రాజు తదితర జాంబాగ్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామివారిని, భ్రమరాంబ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.నల్లమల కొండల మధ్య కృష్ణా నది తీరంలో వెలసిన శ్రీశైలం క్షేత్రం దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది.శ్రీ మల్లికార్జున స్వామివారు ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకరిగా,భ్రమరాంబ అమ్మవారు అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకరిగా కొలువై ఉండటంతో ఈ క్షేత్రానికి విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది.ప్రతి ఏడాది తన సొంత ఖర్చులతో భక్తులను తీర్థయాత్రలకు తీసుకెళ్తూ ఆధ్యాత్మిక సేవను కొనసాగిస్తున్న రాకేష్ జైస్వాల్ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.స్వామివారి, అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థయాత్రను భక్తిశ్రద్ధలతో ముగించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం

**జాంబాగ్ :**
జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకు లు,కార్యకర్తలు, బంధు మిత్రులతో కలిసి శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శిం చారు. ప్రతి ఏడాది భక్తులను దేశంలోని ప్రము ఖ పుణ్య క్షేత్రాలకు తీర్థయాత్రకు తీసుకెళు న్న రాకేష్ జైస్వాల్ ఈ ఏడాది శ్రీశైలానికి యాత్రను ఏర్పాటు చేశారు. ఆంధ్ర ప్రదేశ్లోని నల్లమల కొండల మధ్య కృష్ణా నది తీరాన వెలసిన శ్రీశైలం క్షేత్రంలో భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీ మల్లికార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చడంతో పాటు, అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారిని దర్శించు కుని ఆశీస్సులు పొందారు.ఈ యాత్రలో రాకేష్ జైస్వాల్తో పాటు నర్సింగ్ ఠాకూర్, బాబు రాజ్, కె. సురేష్, రామచందర్ యాదవ్, రవి జైస్వాల్, శరత్, రాజు తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు కలిసి స్వామివారి దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.ప్రతి ఏడాది భక్తులను పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న రాకేష్ జైస్వాల్ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.శ్రీశైల యాత్ర భక్తుల మధ్య ఆధ్యాత్మికతతో పాటు సోదరభావాన్ని పెంపొందించిందని వారు పేర్కొన్నారు.





## వన మహోత్సవానికి అడ్డంకిగా మారిన చికెన్ సెంటర్,బెల్ట్ షాపు



**శంకరపట్నం:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమానికి శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో చికెన్ సెంటర్, బెల్ట్ షాపు అడ్డంకిగా మారింది. శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమం చేపట్టాలని గ్రామపంచాయతీ పాలకవర్గం అధికారులు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని రహదారికి ఇరువైపులా మొక్కలు నాటేందుకు గుంతలు తీశారు.ఒకవైపున రహదారిని ఆక్రమించుకొని చికెన్ సెంటర్ తో పాటు బెల్టు షాపును గ్రామానికి చెందిన వ్యక్తి నిర్వహిస్తున్నాడు. అక్రమంగా ఏర్పాటు చేసిన చికెన్ సెంటర్ ను తీసివేయాలని గతంలో గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు.అయినా సదర్ వ్యాపారి పెడచెవిన పెట్టడంతో సోమవారం గ్రామపంచాయతీ పాలకవర్గం మరోసారి చికెన్ సెంటర్ ను తొలగించాలని వ్యాపారికి సూచించారు. అయినప్పటికీ సదర్ వ్యాపారి తొలగించకుండా ఉండడంతో వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేసేందుకు మండల అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పద్మావతి సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్**
ఉప్పల్ జెడ్పీహెచ్ఎస్లో భౌతిక విద్యా సంచాలకురాలిగా సేవలందించిన జి. పద్మావతి పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పద్మావతిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి పద్మావతి అందించిన సేవలు అభినందనీయమని అన్నారు. జెడ్పీహెచ్ఎస్ ఉప్పల్లో భౌతిక విద్యా సంచాలకురాలిగా, ఉప్పల్ జోనల్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యారంగానికి ఆమె విశేష సేవలందించారని పేర్కొన్నారు.విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పద్మావతి చేసిన కృషి ప్రశంసనీయమని, ఆమెకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం ఆమె సేవలకు దక్కిన గౌరవానికి నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు. పదవీ విరమణ అనంతరం పద్మావతి సంపూర్ణ ఆరోగ్యంతో, ఆనందంగా కుటుంబ సభ్యులతో గడపాలని బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అండగా లయన్స్ క్లబ్

**- జీహెచ్ఎంసీ కార్మికులకు బెడ్షీట్ల పంపిణీ**



**కూకట్పల్లి :**
మహా నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్న జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి ఆధ్వర్యంలో బెడ్షీట్లను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి, వారికి తమవంతు సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి అధ్యక్షులు యక్కంటి వెంకటరెడ్డి (వై.వి.ఆర్.) మాట్లాడుతూ.. నగర పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. ఎండ, వానను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం, నగర పరిశుభ్రత కోసం వారు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. "పారిశుద్ధ్య కార్మికుల సేవలు సమాజానికి ఎంతో కీలకం. వారి కృషిని గుర్తించడం, వారికి అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత మేలు చేయడమే లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి ప్రధాన లక్ష్యం" అని యక్కంటి వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ అన్నేం కోటిరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బెడ్షీట్లను అందజేసి, వారి సేవలను అభినందించారు. బెడ్షీట్లు అందుకున్న పారిశుద్ధ్య కార్మికులు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సేవలను గుర్తించి, తమకు అవసరమైన వస్తువులను అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సేవే లక్ష్యంగా.. సమాజమే కుటుంబంగా భావిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ భూముల వేలం ఆపకపోతే ఉద్యమం.ఈటల రాజేందర్.

**భూముల అమ్మకాలపై కాంగ్రెస్ దృష్టి.వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లి :**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూ జాబితా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేయడంతో పాటు దానిలో 30 శాతం కమిషన్ను వీరు తీసుకునేలా ఈ వ్యవహారం ఉందని తీవ్రస్థాయిలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూములు అమ్మకాల విషయంలో దృష్టి పెట్టడమే తప్ప మౌలిక వస్తువులు కల్పించడంలో విఫలమైందని ఈటెల రాజేందర్ అన్నారు. వచ్చే నెలలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ భూముల వేలం విషయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి వేలం వేసే స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవాళ్ల సొంతింటి కల నెరవేర్చేందుకు హౌసింగ్ బోర్డు ను ఏర్పాటు చేస్తే ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు ఉపయోగపడేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎల్ఐజి,ఎంఐజి, హెచ్ఐజి, ఈడబ్ల్యూఎస్ పేరిట భూములను విక్రయించేందుకు డోర్లు తెరిస్తే రేవంత్ రెడ్డి మొత్తాన్ని గాలికి వదిలేసారని అన్నారు. ఎక్కడ చూసిన చిన్న స్థలంలో నాలుగు నుండి ఆరంతస్తులు నిర్మాణం చేస్తున్నారని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. హౌసింగ్ బోర్డ్ స్థలాలను అమ్మకుండా ఇక్కడ ఉండే నివాసితులకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్, స్కూల్లో నిర్మాణం, ఆట స్థలాలు, పార్కులు, అంగన్వాడి కేంద్రాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. శివారు ప్రాంతాలలో భూములు అమ్మితే 200 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెప్తున్నా నేపథ్యంలో శివారు భూములు అమ్ముకొని ప్రస్తుత ఉన్న భూములను మౌలిక సదుపాయాలకు ఉపయోగించాలన్నారు. రెండో తేదీన జరగనున్న వేలాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లబ్ధిదారులు ఉంటే అక్కడే నిర్మాణాలు చేపట్టాలని శివారు ప్రాంతాలలో ఇచ్చి వారి పొట్టను పొట్ట వద్దని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యేలు, ఎంపీలుగా తాము చెబుతున్నా కూడా ప్రభుత్వం భూముల అమ్మకాల విషయంలో మొండి వైఖరి వీడడం లేదని విమర్శించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**రూ.1.63 లక్షల నగదు,52 పేక ముక్కలు,5 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**కోరుట్ల :**
కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 23వ తేదీ రాత్రి సుమారు 8:45 గంటల సమయంలో గుమ్లాపూర్ గ్రామంలోని ఓ ఇంట్లో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట (3 ఝుతీసం +ఝఎవ) ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడ దాడి నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి పేకాటకు పందెంగా వినియోగిస్తున్న రూ.1,63,100 నగదు, 52 పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లను పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై గేమింగ్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

**పేకాట, జూదానికి దూరంగా ఉండాలి: ఎస్ఐ శ్యామ్ రాజ్**

కోరుట్ల ఎస్ఐ జి. శ్యామ్ రాజ్ మాట్లాడుతూ, డబ్బులు పందెంగా పెట్టి పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువతతో పాటు ప్రజలు కూడా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. తమ పరిసరాల్లో ఎక్కడైనా పేకాట, జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని ఎస్ఐ శ్యామ్ రాజ్ స్పష్టం చేశారు.

# సుష్మిత వ్యాఖ్యలకు కొండా సురేఖను ఎందుకు బాధ్యురాలిని చేస్తున్నారు?

- కొండా సురేఖ ఎక్కడైనా మాట్లాడారా? కాంగ్రెస్ క్రమశిక్షణ చర్యలు అందరికీ సమానంగా ఉండాలి
- ఉగ్గే శ్రీనివాస్ పటేల్







హైదరాబాద్, ఆగస్టు 24 (జన సంఘర్షణ): సుష్మిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖను ఎందుకు బాధ్యురాలిని చేస్తున్నారని ఉగ్గే శ్రీనివాస్ పటేల్ కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రశ్నించారు. కొండా సురేఖ స్వయంగా ఎక్కడైనా ఆ వ్యాఖ్యలు చేశారా? అని ఆయన నిలదీశారు. ఒకరు చేసిన వ్యాఖ్యలకు మరొకరిని బాధ్యురాలిని చేసి మంత్రి పదవి నుంచి తొలగించాలని ప్రయత్నించడం సరికాదని అన్నారు.

**బీసీలకే క్రమశిక్షణ చర్యలా?**

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కమిటీ చర్యలు అందరికీ ఒకే విధంగా వర్తించాలన్నారు. కేవలం బీసీ నాయకుల విషయంలోనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా? రెడ్డి, ఇతర అగ్రవర్ణ నాయకులకు పార్టీ నియమాలు వర్తించవా? అని ప్రశ్నించారు. రాజగోపాల్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, చెన్నారెడ్డి, మైనంపల్లి హనుమంత్‌రెడ్డి తదితరుల విషయంలోనూ ఇదే ప్రమాణాలను పాటించాలని డిమాండ్ చేశారు.

**ఆది శ్రీనివాస్‌కు హోంశాఖ.. నవీన్ యాదవ్‌కు విద్యాశాఖ ఇవ్వాలి**

పార్టీలో సామాజిక న్యాయం, సమతుల్యత పాటించాలని కోరుతూ ఆది శ్రీనివాస్‌కు హోంమంత్రి పదవి, నవీన్ యాదవ్‌కు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని ఉగ్గే శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు.

**కొండా సురేఖను తొలగిస్తే తీవ్ర పరిణామాలు: హెచ్చరిక**

మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేస్తే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా తీవ్రంగా ఎదుర్కొంటామని ఉగ్గే శ్రీనివాస్ పటేల్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. కొండా సురేఖపై చర్యలు తీసుకునే విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. "సుష్మిత వ్యాఖ్యలకు కొండా సురేఖకు సంబంధం ఏమిటి? ఆమె ఎక్కడైనా ఆ వ్యాఖ్యలు చేశారా? ఒకరిని అడ్డుపెట్టుకుని మరొకరిపై చర్యలు తీసుకుంటే సహించేది లేదు. బీసీలకు ఒక న్యాయం, అగ్రవర్ణాలకు మరో న్యాయం ఉండకూడదు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగిస్తే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొంద పెట్టేలా ప్రజల్లోకి వెళ్తాం.. ఖబర్దార్ రేవంత్‌రెడ్డి" అని ఉగ్గే శ్రీనివాస్ పటేల్ తీవ్రంగా హెచ్చరించారు.

# వర్షాలతో శిథిలావస్థకు చేరిన ఇళ్లకు అండగా డాక్టర్ ఎంఏ అఖీమ్

- హంగర్గలో రెండు కుటుంబాలకు ఆర్థిక భరోసా..
- ప్రమాదకర ఇళ్లను ఖాళీ చేయించి అద్దె ఇళ్లలోకి తరలింపు

పోతంగల్, ఆగస్టు 24 (జన సంఘర్షణ): పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామంలో గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రెండు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో పాటు ఇళ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతాయోనన్న భయంతో బాధిత కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయి. గ్రామానికి చెందిన హనుమన్, వడ్ల చారి కుటుంబాల ఇళ్లు ప్రమాదకర స్థితికి చేరిన విషయాన్ని గ్రామ సర్పంచ్ ఉదయ భాస్కర్ సుమారు 15 రోజుల క్రితం మండల నాయకులు, గ్రామ పెద్దలు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎంఏ అఖీమ్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం హంగర్గ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాల ఇళ్లను స్వయంగా పరిశీలించారు. ఇళ్లు ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని గుర్తించిన డాక్టర్ ఎంఏ అఖీమ్.. బాధిత కుటుంబాలు వెంటనే ఇళ్లు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో నివసించాలని సూచించారు. అంతేకాకుండా, అద్దె ఇళ్లలో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని తన సొంత నిధుల నుంచి అందించి ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచారు.

**ఆపదలో అండగా నిలిచిన మానవతావాది....!!**

ప్రాణాలకు ముప్పు ఉన్న సమయంలో తమకు అండగా నిలిచి, సురక్షిత ప్రాంతాలకు తరలేలా సహకరించడంతో పాటు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ ఎంఏ అఖీమ్‌కు బాధిత కుటుంబాలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆయన సేవా దృక్పథం మరెందరికో ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.

**సర్పంచ్ ఉదయ భాస్కర్ ప్రశంసలు...**

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ.. "సమాజంలో ధనవంతులు ఎంతోమంది ఉంటారు. కానీ ఆపదలో ఉన్నవారిని గుర్తించి, సొంత డబ్బును ఖర్చు చేసి వారికి అండగా నిలిచే మంచి మనసు అందరికీ ఉండదు. ప్రమాదకర ఇళ్లలో ఉంటున్న కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించిన డాక్టర్ ఎంఏ అఖీమ్‌కి గ్రామం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు" అని అన్నారు. వర్షాకాలంలో ప్రమాదకర ఇళ్లలో నివసించే.. కుటుంబాల భద్రతను ముందుగానే గుర్తించి, ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చర్యలు





తీసుకోవడం పట్ల గ్రామస్తులు డాక్టర్ ఎంఏ అఖీమ్‌ను అభినందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ఆయన సేవా కార్యక్రమం చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,.. నాయకులు యూసుఫ్, ముత్యాల పండరి, రమేష్, ఉమ్మర్ఖాన్, వడ్ల చారి, కటికల్లా బాగయ్య, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌కు ఎల్లో వార్నింగ్. ఉరుములతో వర్షం

- ఉదయం 10 గంటల వరకు వర్ష సూచన.
- గంటకు 40 కి.మీ. లోపు వేగంతో గాలులు.
- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- తాజా నౌకాస్ట్ విడుదల చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ) మెదక్ జిల్లాకు భారత వాతావరణ శాఖ ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. హైదరాబాద్‌లోని భారత వాతావరణ శాఖ వాతావరణ కేంద్రం సోమవారం (24-08-2026) ఉదయం 7 గంటలకు విడుదల చేసిన జిల్లా స్థాయి నౌకాస్ట్ ప్రకారం మెదక్ జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి వర్షంతో పాటు ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. ఈ హెచ్చరిక ఉదయం 10 గంటల వరకు అమల్లో ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గరిష్ఠంగా గంటకు 40 కిలోమీటర్ల లోపు వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మెదక్‌తో పాటు హనుమకొండ, హైదరాబాద్, జనగామ, కామారెడ్డి, కరీంనగర్, మేడ్చల్-మల్కాజిగిరి, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్ధిపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు కూడా ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. అప్రమత్తంగా ఉండాల్సిందే. ఉరుములు, గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటం మంచిది. వర్షం, ఉరుములు ఉన్న సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనదారులు వర్షం సమయంలో రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించాలి. వాతావరణ పరిస్థితులను బట్టి ఈ ఎల్లో వార్నింగ్‌ను నవీకరించే అవకాశం ఉందని నౌకాస్ట్‌లో పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు తాజా వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు పాటించాలి.



భారత ప్రభుత్వం
(భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ)
భారత వాతావరణ శాఖ
వాతావరణ కేంద్రం, బేగంపేట
విమానాశ్రయం, హైదరాబాద్ -500 016.

Government of India
(Ministry of Earth Sciences)
Indian Meteorological Department
Meteorological Centre, Begumpet
Airport, Hyderabad -500 016.

District level Nowcast of Telangana

TIME OF ISSUE: 2026-08-24 (07:00:00 Hrs IST) Valid upto: (10:00:00 Hrs IST)

Yellow Warning(Be Updated)

Light rain and Light Thunderstorms with maximum surface wind speed less than 40 kmph. likely in HANAMKONDA, HYDERABAD, JANGAON, KAMAREDDY, KARIMNAGAR, M. MALKAJGIRI, MAHABUBABAD, MEDAK, NAGARKURNOOL, RAJANNA SIRCILLA, RANGAREDDY, SIDDIPET, WARANGAL, Y. BHUVANAGIRI districts.

హన్మకొండ, హైదరాబాద్, జనగాం, కామారెడ్డి, కరీంనగర్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబాబాద్, మెదక్, నాగర్ కర్నూల్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో తేలికపాటి వర్షం మరియు ఉరుములతో కూడిన తేలికపాటి వర్షం (గాలి వేగం గంటకు 40 కిమీ వరకు) వచ్చే అవకాశం వుంది.

01:12:23Z

Duty Officer

# సుష్మిత వ్యాఖ్యలకు కొండా సురేఖను ఎందుకు బాధ్యురాలిని చేస్తున్నారు?

- కాంగ్రెస్‌లో క్రమశిక్షణ చర్యలు అందరికీ సమానంగా ఉండాలన్న డోంగ్లి శ్రీనివాస్ డిమాండ్
- మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగిస్తే తీవ్ర పరిణామాలంటూ హెచ్చరిక



హైదరాబాద్, ఆగస్టు 24 (జన సంఘర్షణ): సుష్మిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖకు సంబంధం ఏమిటని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని డోంగ్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. కొండా సురేఖ స్వయంగా ఎక్కడైనా ఆ వ్యాఖ్యలు చేశారా అని నిలదీశారు. ఒకరి వ్యాఖ్యలకు మరొకరిని బాధ్యురాలిని చేసి మంత్రి పదవి నుంచి తొలగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కమిటీ చర్యలు అందరికీ సమానంగా.... వర్తించాలన్నారు. కేవలం బీసీ నాయకుల విషయంలోనే క్రమశిక్షణ చర్యలు ఉంటాయా? రెడ్డి, ఇతర అగ్రవర్ణ నాయకులకు అవి వర్తించవా? అని ప్రశ్నించారు. రాజగోపాల్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, చెన్నారెడ్డి, మైనంపల్లి హనుమంత్‌రెడ్డి తదితరుల విషయంలోనూ ఇదే ప్రమాణాలు పాటించాలన్నారు. అదే సమయంలో ఆది శ్రీనివాస్‌కు హోం మంత్రి పదవి, నవీన్ యాదవ్‌కు విద్యాశాఖ మంత్రి పదవి ఇవ్వాలని డోంగ్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేస్తే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా తీవ్రంగా ఎదుర్కొంటామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాగ్రత్తగా వ్యవహరించాలని డోంగ్లి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సిందే.
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు డిమాండ్.
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు తెలిపారు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ) విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు రెండు రోజుల నిరాహార దీక్షకు శ్రీకారం చుట్టారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా, కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా రామచంద్ర రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడటం సరికాదని ఆయన అన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయకపోతే భారతీయ జనతా పార్టీ తదుపరి తీసుకునే నిర్ణయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరాహార దీక్ష కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది.

# పుట్టి మానెమ్మ కుటుంబానికి కంతారెడ్డి ఆర్థిక సాయం



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ) మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన పుట్టి మానెమ్మ మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంతారెడ్డి తిరుపతిరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైరి సురేష్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బైరి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ నాయకులు బైరి శేకయ్య, పొట్టి శేకయ్య, అక్బర్, పుట్టి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారుల సంఘానికి నూతన కార్యవర్గం

- ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికలు.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ) మెదక్ జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగాయి. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 20న ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల నోడల్ అధికారి అదనపు ఎస్పీ, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, రామకృష్ణ పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా కొనసాగాయి. మఎన్నికల ఏర్పాట్లను ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు స్వయంగా పరిశీలించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నోడల్ అధికారి, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిధిలోని వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా అభిలాష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. ఆర్ఎస్ఐ నరేష్ కార్యదర్శిగా, విజయ్ కోశాధికారిగా రాము, సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సంఘంలో ఎక్స్‌అఫిషియో సభ్యులుగాసాజిద్ అలీ, సతీష్, విజయ్ కుమార్, గంగామణి, నర్సింలు, రేణుక ఎన్నికయ్యారు. గోపాల్, భాగ్యలక్ష్మి కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు. పోలీస్ అధికారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

జన సంఘర్షణ
మంగళవారం
25 ఆగస్టు 2026

# వన మహోత్సవ లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.
- రేపు జిల్లావ్యాప్తంగా భారీగా సామూహిక మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించాలి.
- మొక్కల సంరక్షణ,మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- మెదక్ జిల్లాలో 31 లక్షల 95 వేల లక్ష్యానికి 19 లక్షల 43వేల 654 మొక్కల నాటి
- 60.83 శాతం లక్ష్యం పూర్తి.
- వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)

వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ డీ ఎఫ్ ఓ జో.జి తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా,ఇప్పటివరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు.రేపు వన మహోత్సవంలో భాగంగా అన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలు,రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు.ప్రతి మండలం, గ్రామం,పట్టణ ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్‌ఎస్‌ఎస్,ఎన్‌సీసీ విద్యార్థులు,యువత, ప్రజాప్రతినిధులను పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని మంత్రి సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి తెలిపారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని,మొక్కల మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలని,చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలను నాటాలని ఆదేశించారు.నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని,అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని అన్నారు. దేవాలయాలు,పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు.బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని,వన మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని మంత్రి ఆదేశించారు. మెదక్ జిల్లాలో.60. 83 శాతం లక్ష్యం పూర్తి.కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో వన మహోత్సవం కింద 31లక్షల 95 మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు19 లక్షల 43వేల 654 మొక్కలు నాటి .60.83 %.శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. మంత్రి సూచనల మేరకు రేపు జిల్లావ్యాప్తంగా భారీ




స్థాయిలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్నినిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని మండలాలు,గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వన మహోత్సవ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి,జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి ఫ్ ఓ జో జి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తం

- ప్రజా భద్రతే ధ్యేయం
- జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన కలెక్టర్ ప్రతిమా సింగ్.
- మెదక్ జిల్లాకు ఎల్లో అలర్ట్.
- అధికారులు అందుబాటులో ఉండాలి.
- లోతట్టు ప్రాంతాలు,చెరువులు, కుంటలపై నిరంతర నిఘా
- శిథిల భవనాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.
- విద్యుత్ ప్రమాదాలు, వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి
- శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)



భారీ వర్షాల నేపథ్యంలో మెదక్ జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు మెదక్ జిల్లా ఎల్లో అలర్ట్‌లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ కలెక్టర్ సోమవారం ప్రకటన విడుదల చేశారు. క్షేత్రస్థాయి అధికారులు ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ప్రాణ,ఆస్తి నష్టాలను నివారించేందుకు గ్రామ పంచాయతీలు,పురపాలక సంఘాల పరిధిలో తక్షణ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా వర్షపు నీటితో మునిగిపోయే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాలు, రహదారులు,వంతెనలు, కల్వర్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందున నీటిపారుదల శాఖ అధికారులు వాటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైన చోట ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు.రోడ్లు--భవనాల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, నీటిపారుదల,విద్యుత్,జిల్లా పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు ఆర్డీవోలు, తహసీల్దార్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శిథిల భవనాలను వెంటనే తనిఖీ చేయాలి. పాత, శిథిలమైన,నిర్మాణపరంగా బలహీనంగా ఉన్న భవనాలను క్షేత్రస్థాయిలో తక్షణమే తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రమాదకరమైన భవనాల్లో నివసిస్తున్న వారిని గుర్తించి వెంటనే ఖాళీ చేయించేందుకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో తాత్కాలిక సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి బాధితులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.డ్రైనేజీల్లో చెత్త తొలగించాలి. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు అన్ని ప్రధాన కాలువలు,కల్వర్టులు, ఫీడర్ ఛానెళ్లలో పేరుకుపోయిన పూడిక,చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. నీరు నిలిచిపోయే హాట్‌స్పాట్‌లు, లోతట్టు ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి అధిక సామర్థ్యం కలిగిన డీవాటరింగ్ పంపులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. డెంగ్యూ, మలేరియాపై అప్రమత్తం వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య,స్థానిక సంస్థల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. డెంగ్యూ,మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు యాంటీ-లార్వల్ చర్యలు,స్పేస్ స్ప్రేయింగ్, అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి కలుషితానికి తావివ్వొద్దు మురుగునీరు తాగునీటి సరఫరాలో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని సూచించారు. నిరంతర క్లోరినేషన్ జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో పంపిణీ చేసేందుకు తగినన్ని నీటి శుద్ధి మాత్రలను అందుబాటులోఉంచుకోవాలని ఆదేశించారు. గుంతలు, మ్యాన్‌హోళ్ల వద్ద బారికేడ్లు వర్షాలతో రహదారులు దెబ్బతిని ప్రమాదకరంగా మారకుండా సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.పెద్ద గుంతలను వీలైనంత త్వరగా పూడ్చాలని,తెరిచి ఉన్న నిర్మాణ గుంతలు, మ్యాన్‌హోళ్లు,వరద నీటితో నిండిన రహదారుల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాలకు కూలిపోయిన చెట్లు,రోడ్లపై పడిన శిథిలాలను వెంటనే తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రత్యేక జాగ్రత్త వర్షాల సమయంలో విద్యుదాఘాత ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకొని ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తెరిచి ఉన్న జంక్షన్ బాక్సులు, వదులుగా వేలాడుతున్న విద్యుత్ తీగలు,నీరు నిలిచిన ప్రాంతాల్లోని విద్యుత్ స్తంభాలను తనిఖీ చేసి ప్రమాదకర పరిస్థితులను వెంటనే సరిచేయాలని సూచించారు.భారీ వర్షాల సమయంలో ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ పరిస్థితులను పర్యవేక్షించాలి.అత్యవసర పరిస్థితి ఎదురైతే శాఖల మధ్య సమన్వయంతో వెంటనే స్పందించాలి అని కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజా భద్రతను నిర్ధారించడంతో పాటు జనజీవనానికి అంతరాయం తగ్గించేలా జిల్లా వ్యాప్తంగా పటిష్ట ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు.

# మృతురాలు రామవ్వ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన రామవ్వ అనారోగ్యంతో మరణించారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, ఉపసర్పంచ్ మహేష్, ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ, రమేష్, శ్రీను, మహేందర్, సిద్ధ రాములు, తిమ్మయ్య, జెట్ చెరువు తండా సర్పంచ్ బాబు, గౌతమ్, సురేష్, రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఐ ఆర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, ఆగష్టు 24(జనసంఘర్షణ):



భద్రాచలం నియోజకవర్గం ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్‌గా నియమితులైన జక్కని అనిత, భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని బి ఎల్ ఏ లకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమగ్ర శిక్షణతో పాటు పలు కీలక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు పాల్గొని, బి ఎల్ ఏ లకు ముఖ్యమైన సూచనలు చేశారు. ముఖ్యంగా ఎస్ ఐ ఆర్ రెండో విడత కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఏ లు, సూపర్వైజర్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌ను అన్ని విధాలుగా క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు తప్పిపోకుండా చూడాలని, అలాగే మరణించిన ఓటర్లు, డబుల్ ఓట్లు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్లు తదితర వివరాలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన చోట తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా పూర్తి చేసి, పారదర్శకమైన, తప్పులులేని ఓటర్ జాబితా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని విజయ్ నాయుడు కోరారు.

# మున్సిపల్ ఆస్తిని వెంటనే కాపాడాలి

- రామాయంపేట మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్ కు ఎనిమిదవ వార్డ్ బిజెపి కౌన్సిలర్ జంగంపల్లి శంకర్ గౌడ్ తెలిపారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)




గత నెలలో రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో హీరో షోరూం, ఎన్ హెచ్ 44 వద్ద మంచి నీళ్ల బావి (మున్సిపల్ స్థలం 160 గజములు సుమారు 65,లక్షల వరకు ఉంటది) ని మట్టి తో నింపి భూమిని ప్రైవేటు వ్యక్తులు, నాయకులు చదును చేసింద్రు. కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అని మున్సిపల్ ఆస్తిని కాపాడాలె, కొలతలు చూసి ఫెన్సింగ్ చేయాలె అని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే మున్సిపల్ అధికారులు స్పందించి ప్రభుత్వ మున్సిపాలిటీ ఆస్తిని స్వాదీనం చేసుకునే విషయంలో కమిషనర్ రవీందర్ స్పందించారు. అని 8 వ వార్డు బిజెపి కౌన్సిలర్ జంగంపల్లి శంకర్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులు వెళ్లి ఆక్రమణకు గురైన మున్సిపాలిటీ భూమిలో బోర్డు పాతినట్లు తెలిపారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

- ప్రజావాణిలో (55 ) దరఖాస్తుల స్వీకరణ.
- డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)

సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన అర్జీలను పరిశీలిస్తూ ఆర్జీదారుల సమస్యలను పూర్తిగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి వినతిపై నిర్లక్ష్యం లేకుండా స్పందించి, నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. నేటి ప్రజావాణిలో (55) దరఖాస్తులను అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ స్వీకరించారు.

## జల్లపల్లి అబాదిలో 20 గుంటల భూమికి హద్దులు నిర్ణయించి రక్షణ కల్పించాలి

పోతంగల్/, ఆగస్టు 24 /(జన సంఘర్షణ):




జల్లపల్లి అబాది గ్రామంలోని సర్వే నంబర్ 196లో WIL సంస్థ ద్వారా కేటాయించబడిన భూమికి తక్షణమే సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని, డీమార్కేషన్ పూర్తి చేసి భూమికి రక్షణ కల్పించాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు నమోదైంది. జల్లపల్లి అబాది గ్రామానికి చెందిన యూసుఫ్ ఈ మేరకు పోతంగల్ మండల ప్రజావాణిలో ఫిర్యాదు సమర్పించారు. సంబంధిత భూమి విషయంలో ఇరువర్గాల మధ్య భవిష్యత్‌లో ఎలాంటి న్యాయపరమైన వివాదాలు తలెత్తకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఫిర్యాదులో భాగంగా గతంలో తహసీల్దార్.. పోతంగల్ నుంచి జారీ చేసిన పత్రాలు, NSL సంస్థకు భూమి కేటాయింపునకు సంబంధించిన పత్రాలు, ఉన్నతాధికారులకు పంపిన నివేదికలు తదితరాలను ప్రస్తావించారు. సంబంధిత రికార్డులను పరిశీలించి భూమిని సర్వే చేసి, ఖచ్చితమైన హద్దులు నిర్ణయించి, డీమార్కేషన్ చేయడంతో పాటు భూమిని రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గ్రీవెన్స్ ఐడీ: ఐఫ్గీ824083600070గా ప్రజావాణిలో ఫిర్యాదు నమోదైంది.. అధికారులు స్పందించి సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఫిర్యాదుదారు కోరుతున్నారు.

## మెదక్ జిల్లాలో వైద్య, ఆరోగ్య సేవల బలోపేతానికి కృషి

- **క్రిటికల్ కేర్ బ్లాక్ ను త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం.**
- **క్రిటికల్ కేర్ బ్లాక్ ను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)



రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మెదక్ జిల్లా కేంద్రం లోని నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ ను స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ బ్లాక్ ను త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్ల పై జి జి హెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. సునీత దేవి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.నితిన్ కబ్రా, డిఎంహెచ్ ఓ డాక్టర్. జ్ఞానేశ్వర్, డిసిహెచ్ఎస్ డాక్టర్. శివ దయాళ్,వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ శాసన సభ్యుడు మైనంపల్లి హనుమంత రావు గార్లు పాల్గొన్నారు.క్రిటికల్ కేర్ బ్లాక్ ను త్వరలో ప్రారంభించేందుకు అవసరమైన హెచ్ ఆర్. ఎక్విప్మెంట్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ సేవలను అందుబాటులోకి తేవడం పై రేపు (ఝవ. 25.08.2026) న హైదరాబాద్ సచివాలయం లో ఉన్నత స్థాయి సమావేశం కు రావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అలాగే, జి జి హెచ్ ఆసుపత్రి లో వైద్య సేవల బలోపేతం పై మంత్రి చర్చించారు. జి జి హెచ్ నూతన భవన నిర్మాణం పై చర్చించారు.మెడికల్ కాలేజీ విద్యార్థులకు హాస్టల్ నిర్మాణం పై చర్చించారు.తూప్రాన్ లో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు.జిల్లాలో నర్సాపూర్ ,రామాయంపేట, కౌడిపల్లి, తూప్రాన్ లలో కిడ్నీ రోగులకు అందిస్తున్న డయాలసిస్ సేవలపై చర్చించారు. మెదక్ జిల్లాలో వైద్య,ఆరోగ్య సేవల బలోపేతానికి అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

## మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం పలికిన పార్టీ నాయకులు కార్యకర్తలు

- **మెదక్ జిల్లా రామాయంపేట మండలం మెదక్ బైపాస్ రోడ్డు వద్ద వందల సంఖ్యలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)



తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రామాయంపేట పట్టణంలోని పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే సమావేశానికి వెళుతుండగా అక్కన్నపేట బైపాస్ వద్ద మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన పార్టీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని టీపిసిసి అధ్యక్షునికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

- **సీఐ సురేష్ గౌడ్ పిలుపు**
- **ఇల్లందును డ్రగ్స్ రహిత ప్రాంతంగా మార్చడమే లక్ష్యం: సీఐ తాటిపాముల సురేష్ గౌడ్**
- **మాదకద్రవ్యాల నిర్మూలనపై ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో సర్పంచులు, కౌన్సిలర్లతో అవగాహన సమావేశం**
- **గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలపై కఠిన నిఘా - సమాచారం ఇస్తే తగిన చర్యలు**
- **యువతను క్రీడల వైపు మళ్లించి వ్యసనాలకు దూరం చేస్తాం: ప్రజాప్రతినిధుల స్పష్టం**

ఇల్లందు ఆగస్టు 24 (జన సంఘర్షణ)




ఇల్లందు మండలంలో యువతను మాదకద్రవ్యాల రక్కసి బారి నుంచి కాపాడేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజాప్రతినిధులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఇల్లందు పట్టణం, పరిసర గ్రామాలను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు సభ్యులతో పాటు పోలీస్ శాఖకు చెందిన పలువురు అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో సీఐ తాటిపాముల సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఒక వ్యక్తి జీవితమే కాకుండా, అతనిపై ఆధారపడిన ఇల్లాలు, పిల్లలు, మొత్తం కుటుంబం నాశనమవుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతలతో పాటు భావి తరాల భవిష్యత్తును కాపాడుకోవడం అందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. యువత మరియు విద్యార్థుల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడం ప్రజాప్రతినిధులుగా మనందరి ప్రాథమిక కర్తవ్యమని సీఐ సురేష్ గౌడ్ నొక్కిచెప్పారు. ఇల్లందు ప్రాంతాన్ని మత్తు రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐ సురేష్ గౌడ్ పిలుపునకు స్పందించిన కౌన్సిలర్లు, సర్పంచులు మాట్లాడుతూ తమ తమ గ్రామాలు, వార్డుల్లోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీధుల్లో డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, చట్టపరమైన తీవ్ర దుష్పరిణామాలపై ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు విస్తృతంగా వివరిస్తామని చెప్పారు. పట్టణంలోని బస్ స్టాండ్, పాన్ షాపులు, మెడికల్ షాపుల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని నిర్ణయించారు. ఎక్కడైనా గంజాయి అమ్మకం లేదా అక్రమ సాగు కనిపిస్తే వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్లు 1908, 8712671111 లేదా 'ఈగల్' యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువత తమ అమూల్యమైన సమయాన్ని చెడు వ్యసనాలకు కేటాయించకుండా ఉండేందుకు ప్రతి వార్డు, గ్రామంలో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. క్రీడల ద్వారా యువతలో చైతన్యం నింపి వారి దృష్టిని సన్మార్గం వైపు మళ్లిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు ఉమ, సారంగపాణిలతో పాటు కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, కానిస్టేబుల్ షేక్ సలీముద్దీన్, పి. నాగేశ్వరావు, దుర్గాచారి, మహేష్, బన్నీ లాల్, రాణి, ఎం. నాగేశ్వరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## చట్టబద్ధంగా,పారదర్శకంగా ఫిర్యాదుల పరిష్కారం

- **ప్రజా ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ.**
- **ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలి.**
- **మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)



ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఒక్కో అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత,కుటుంబ సమస్యలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలపై ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ జరిపి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి వినతిదారుడి సమస్యను బాధ్యతగా పరిగణించి, ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.

## సింగరేణిలో ఘనంగా డాక్టర్ బాదావత్ రవి జన్మదిన వేడుకలు..

- **ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ..**

కారేపల్లి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్




కారేపల్లి: మిషన్ వాక్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బాదావత్ రవి జన్మదిన వేడుకలను సింగరేణి ప్రాంతంలో అభిమానులు, ఫౌండేషన్ టీమ్ సభ్యులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. కేవలం సంబరాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో ఈ వేడుకలను జరపడం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాగంగా మిషన్ వాక్ టీం ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం,సేవా స్ఫూర్తిని చాటుకోవడమే తమ లక్ష్యమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

**కేక్ కట్ చేసిన జవాన్ దశరథ్**

కారేపల్లి మెయిన్ సెంటర్‌లో టీమ్ సభ్యుడు గుగులోత్ నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జవాన్ దశరథ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ రవి మరిన్ని సంవత్సరాలు ప్రజా సేవలో ముందంజలో ఉండాలని అభిమానులు ఆకాంక్షించారు. అనంతరం కారేపల్లి సీఐ నూనావత్ సాగర్‌తో పాటు పోలీస్ సిబ్బందిని మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు అందజేశారు. ప్రజా భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు షరీఫ్,రాయల శ్రీనువాస్, హాట్కార్ రాంబాబు, బన్సీలాల్, రాజాసింగ్, సాయి, అజయ్, రాంకీ బాలు ప్రవీణ్ పాటమ్మ నాగేంద్రబాబు, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

- **నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి.**
- **రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలి.**
- **మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, కేసుల దర్యాప్తు,పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించిన ఎస్పీ పెండింగ్ కేసులను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి కేసులో ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, నిందితులకు శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో అలసత్వం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి,చట్టపరంగా, నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని ఎస్పీ సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సానుభూతితో విని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన పోలీసు సేవలు అందించాలని స్పష్టం చేశారు. మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి,ఇతర మాదకద్రవ్యాలు,పేకాట, అక్రమ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణలో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. క్రమశిక్షణ,సమయపాలనతో విధులు నిర్వహిస్తూ



ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంచేలా పనిచేయాలని ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎస్పీ వెంట డియస్పి ప్రసన్న కుమార్,సీఐ లు మహేష్, రాజశేఖర్ రెడ్డి,సందీప్ రెడ్డి, ఎస్ ఐ.సుమన్ సిబ్బంది ఉన్నారు.

# 138 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి ప్యాసింజర్‌ను వెంటనే పునరుద్ధరించాలి

- కంచర్ల డిమాండ్
- ఇల్లందు ప్యాసింజర్ రైలు పునరుద్ధరణకై కంచర్ల శ్రీనివాస్ రావు నిరాహార దీక్ష
- ఇల్లందు నుండి డోర్నకల్ మధ్య 3 పూటలా రైలు నడపాలని ఉద్యమకారుడు కంచర్ల శ్రీనివాస్ రావు పట్టు
- రైల్వే అధికారులు, కేంద్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించాలి
- బ్రిటిష్, నిజాంల కాలంలో వెలిగిన ఇల్లందు రైల్వే నేడు గమ్యం లేని స్థితిలో పడటం దారుణం






ఇల్లందు (జన సంఘర్షణ) ఆగస్టు 24

**ప్యాసింజర్ పునర్జీవం పొందేనా..? ఇల్లందు ప్యాసింజర్ కోసం కంచర్ల శ్రీనివాస్ రావు నిరాహార దీక్ష**



భారతీయ రైల్వే చరిత్రలో దాదాపు 138 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఇల్లందు (సింగరేణి) ప్యాసింజర్ రైలును వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కంచర్ల శ్రీనివాస్ రావు నిరాహార దీక్ష చేపట్టారు. ఇల్లందు నుండి డోర్నకల్ మధ్య రోజుకు మూడు పూటలా ఈ రైలును నడపాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడిగా, రజక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర మాజీ కార్యదర్శిగా మరియు ఇల్లందు రజక సంఘం మాజీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన కంచర్ల శ్రీనివాస్ రావు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారు. తాజాగా ఇల్లందు రైల్వే స్టేషన్ పూర్వ వైభవం కోసం, ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ కోసం ఆయన ఈ నిరాహార దీక్షకు దిగారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ఇల్లందు రైల్వే స్టేషన్‌కు ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉందని గుర్తుచేశారు. ఒకప్పుడు బొగ్గు రవాణాతో పాటు వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చిన ఈ స్టేషన్, నేడు పాలకుల నిర్లక్ష్యం వల్ల గమ్యస్థానమే లేని స్థితికి చేరుకోవడం బాధాకరమన్నారు 1871లో బ్రిటిష్ పాలకులు ఇల్లందు ప్రాంతంలో బొగ్గు నిల్వలను గుర్తించారని, ఆ బొగ్గును తరలించడానికి 1888లోనే డోర్నకల్ నుండి ఇల్లందుకు మొదటి రైల్వే లైన్ నిర్మించారని కంచర్ల శ్రీనివాస్ రావు వివరించారు. నాటి నిజాం పాలకులు (చీ+ూ= - నిజాంస్ గవర్నమెంట్ స్టేట్ రైల్వే) పేరిట ఈ స్టేషన్‌కు 'సింగరేణి కాలరీస్' అని నామకరణం చేసి నడిపించిన చరిత్ర మనకు ఉందన్నారు. అప్పట్లో ఇల్లందులో ఉత్పత్తి అయిన బొగ్గును డోర్నకల్ మీదుగా నాటి బెజవాడ (విజయవాడ)తో పాటు మద్రాస్, కలకత్తా వంటి మహానగరాలకు రవాణా చేసేవారని ఆయన తెలిపారు. బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికులను, ఇతర ప్రాంతాల ప్రజలను తరలించేందుకు నాడే ప్యాసింజర్ రైలును అందుబాటులోకి తెచ్చారని గుర్తుచేశారు. కాలక్రమేణా బెల్లంపల్లి ప్రాంతంలో కూడా బొగ్గు నిల్వలు వెలికితీయడంతో, కార్మికులు మరియు ప్రజల రవాణా సౌకర్యార్థం ఇల్లందు నుండి బెల్లంపల్లి వరకు 'సింగరేణి ప్యాసింజర్' పేరిట రైలును ఏర్పాటు చేశారని కంచర్ల శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. మొదట బొగ్గు ఇంజన్‌తో నడిచిన ఈ సింగరేణి ప్యాసింజర్, కాలక్రమేణా ఎలక్ట్రికల్ ఇంజన్ స్థాయికి చేరుకుందని.. ఇల్లందు నుండి బయలుదేరే ఈ రైలు ద్వారా ప్రయాణికులు డోర్నకల్ చేరుకుని అక్కడ నుండి విజయవాడ మరియు ఇతర దూర ప్రాంతాలకు వెళ్లేవారని ఆయన తెలిపారు. ఆనాడు బ్రిటిష్ పాలకులు, నిజాం పాలకులు సాంకేతికంగా సవాళ్లు ఉన్న కాలంలోనే రైల్వే రవాణాను సమర్థవంతంగా నిర్వహించారని.. కానీ నేటి మన పాలకులకు అది ఎందుకు సాధ్యం కావడం లేదని కంచర్ల శ్రీనివాస్ రావు ప్రశ్నించారు.

రాష్ట్ర పాలకులకు పట్టకపోవడం, కేంద్ర పాలకులకు గిట్టకపోవడం వల్లనే ఇంతటి ఘన చరిత్ర ఉన్న ఇల్లందు ప్యాసింజర్ నేడు మూలనపడిందని కంచర్ల శ్రీనివాస్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు, కార్మికులు మరియు విద్యార్థుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని రైల్వే అధికారులు, కేంద్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇల్లందు నుండి డోర్నకల్ వరకు రోజుకు 3 పూటలా ప్యాసింజర్ రైలును పునరుద్ధరించే వరకు తన నిరాహార దీక్ష, పోరాటం ఆగదని కంచర్ల శ్రీనివాస్ రావు తేల్చి చెప్పారు. సామాన్యుల రవాణా కష్టాలను తీర్చడానికి సింగరేణి ప్యాసింజర్‌కు మళ్లీ పునర్జీవం పోయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇల్లందు చారిత్రక వారసత్వాన్ని, రైల్వే వ్యవస్థను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో కలిసి రావాలని కంచర్ల శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. తక్షణమే సంబంధిత అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని కంచర్ల శ్రీనివాస్ రావు హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనలో రూ.12 వేల కోట్లకు చేరిన ఫీజు బకాయిలు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి: 5 లక్షల మంది విద్యార్థుల సంతకాల సేకరణ
- ఉస్మానియాకు ఇస్తామన్న రూ.1,000 కోట్లు ఏవి? సిఎం రేవంత్‌పై ధ్వజమెత్తిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
- విద్యార్థుల ఆందోళనలపై పోలీసుల దురుసుతనం కాంగ్రెస్ నిరంకుశత్వానికి నిదర్శనం
- హామీలను తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి

హైదరాబాద్ (జన సంఘర్షణ) ఆగస్టు 24




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకై బిజెవైఎం ఆధ్వర్యంలో 'ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి' నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఉద్యమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ కళాశాలలకు వెళ్లి దాదాపు 5 లక్షల మంది విద్యార్థుల నుంచి స్వయంగా సంతకాలు సేకరించామని రాంచందర్ రావు తెలిపారు. "మా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి" అని విద్యార్థులు సంతకాల ద్వారా కాంగ్రెస్ పాలనపై తమ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దురుసుగా వ్యవహరించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి స్పష్టమైన నిదర్శనమని ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. పాలిటెక్నిక్ విద్యార్థులపై లాఠీచార్జ్ చేయించడం, ఆయుష్, హోమియోపతి విద్యార్థులు స్టైఫండ్ల కోసం ఆందోళన చేస్తున్నా స్పందించకపోవడం దారుణమన్నారు. విద్యాశాఖను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నప్పటికీ, విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికొదిలేశారని రాంచందర్ రావు ఆరోపించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లి రూ. 1,000 కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి, ఇప్పటివరకు రూ. 1,000 కూడా విడుదల చేయకపోవడం విద్యార్థులను మోసం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ. 8 వేల కోట్ల ఫీజు బకాయిలను పెండింగ్‌లో పెడితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరో రూ. 4 వేల కోట్లు పెంచి మొత్తం బకాయిలను రూ. 12 వేల కోట్లకు చేర్చిందని గణాంకాలతో సహా వివరించారు. దీనివల్ల రాష్ట్రంలోని దాదాపు 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు సమయానికి విడుదల కాకపోవడంతో ఒకవైపు కళాశాల యాజమాన్యాలు అధ్యాపకులకు జీతాలు చెల్లించలేకపోతున్నాయని, మరోవైపు కోర్సులు పూర్తయినా విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లను అందజేయకుండా నిలిపివేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో యూత్ డిక్లరేషన్ పేరుతో పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు విద్యార్థులకు ఇచ్చిన స్కాలర్‌షిప్‌లు, ఫీజుల చెల్లింపు హామీలను పూర్తిగా విస్మరించిందని రాంచందర్ రావు విమర్శించారు. హైకోర్టు హెచ్చరికల తర్వాత కూడా అడ్వాన్స్‌గా ఇస్తామన్న రూ. 2 వేల కోట్లను విడుదల చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యార్థులను రెచ్చగొట్టడం మానుకోవాలని సూచించారు. దమ్ముంటే తెలంగాణకు వచ్చి, ఇక్కడి విద్యార్థులకు కాంగ్రెస్ సర్కారు ఎగ్గొట్టిన రూ. 12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సమాధానం చెప్పాలని రాంచందర్ రావు నేరుగా సవాల్ విసిరారు. మరోవైపు నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అపారమైన అవకాశాలను కల్పిస్తోందని ఎన్. రాంచందర్ రావు కొనియాడారు. నేడు భారత్ అంతరిక్షంలోకి రాకెట్లను పంపే స్థాయికి ఎదిగిందని, అయితే తెలంగాణలో మాత్రం విద్యార్థులు చదువుల కోసం, బకాయిల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి కాంగ్రెస్ వల్ల వచ్చిందని పోల్చి చెప్పారు. విద్యాశాఖ బాధ్యతలను స్వీకరించి కూడా విద్యార్థుల కనీస సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు తమ పోరాటం ఆగదని రాంచందర్ రావు స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపైనా భారతీయ జనతా పార్టీ అగ్రభాగాన నిలిచి పోరాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగొచ్చి ఫీజుల బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించేంత వరకు ప్రజా ఉద్యమాలు, నిరసన కార్యక్రమాల ద్వారా నిరంతరం ఒత్తిడి తెస్తూనే ఉంటామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరించారు.

# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలి.

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి.
- ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.
- మ్యాపింగ్ కాని,అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి.
- జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)







ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వివరిస్తూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. జిలత్లాలోని నియోజకవర్గాల వారీగా అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, ఎన్నికల విభాగం సూపరింటెంట్ గఫార్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లకు రూ.74.62 కోట్ల పరిపాలనా అనుమతి....

- బాన్సువాడ నియోజకవర్గానికి ప్రాధాన్యం..
- సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు...

కామారెడ్డి ప్రతినిధి/ఆగస్టు 24/జన సంఘర్షణ




బాన్సువాడ: ప్రజా పాలనలో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన శాస్త్రీయ విద్య అందించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 287 ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌ల నిర్మాణం, అవసరమైన పరికరాల కొనుగోలు కోసం సమగ్ర శిక్షా ప్రాజెక్టు నుంచి రూ. 74.62 కోట్ల నిధుల వినియోగానికి పరిపాలనా అనుమతి మంజూరైంది. పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు.... నవీన్ నికోలస్ శనివారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి రూ. 25 లక్షలు కేటాయించగా, అందులో సైన్స్ పరికరాల కోసం రూ. 1 లక్ష చొప్పున కేటాయించారు. ల్యాబ్‌ల నిర్మాణ పనులు చేపట్టేందుకు తెలంగాణ విద్యా సంక్షేమ, మౌలిక అభివృద్ధి సంస్థ (టీజీఈడబ్ల్యూఐడీసీ) అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందుబాటులోకి రావడంతో పాటు, శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి స్పందిస్తూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటుకు భారీగా నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యా మౌలిక వసతులు మరింత బలోపేతం కావాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందేలా ప్రభుత్వం చర్యలు కొనసాగించాలని ఏనుగు రవీందర్‌రెడ్డి ఆకాంక్షించారు.

# ఉమ్మడి మెదక్ పీఏసీ సమావేశం నిర్వహణ

- కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరు కష్టపడాలి.
- కష్టపడిన వారికి ఫలితం ఏ రోజైనా ఉంటుంది.
- పార్టీ కోసం కష్టపడ్డ వారికి పార్టీలో త్వరలో 70 నుండి 80 శాతం మంది కార్యకర్తలకు పదవులు దక్కుతాయి.
- పార్టీ హద్దులు దాటితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవు ఎవరిని ఉపేక్షించలే లేము.
- మాట్లాడే ముందు తగు జాగ్రత్తలు తీసుకొని మాట్లాడాలి కార్యకర్తలకు నాయకులకు జాగ్రత్తగా వహించాలని ఆయన హితో పలికారు.
- పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు.
- టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.





**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)**

ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పీఏసీ సమావేశం డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,మల్కాజిగిరి మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్.మైనంపల్లి రోహిత్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్, మాజీ మంత్రి చంద్ర శేఖర్ రావు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి,సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, సీనియర్ నాయకులకు తగిన పదవులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్టీలో భర్తీ చేస్తున్న పదవుల్లో 70 నుంచి 80 శాతం వరకు పార్టీ కోసం దీర్ఘకాలంగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు కేటాయిస్తున్నామని, కేవలం 20 శాతం పదవులు మాత్రమే స్థానిక ఎమ్మెల్యేల సూచనల మేరకు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంత్రి సీతక్క కూడా ఇదే విధానంలో పదవుల పంపిణీ చేపట్టారని, రాష్ట్రవ్యాప్తంగా ఇదే పద్ధతిని అమలు చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, అయితే పార్టీ హద్దులు దాటి వ్యవహరించే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇందులో తనతో పాటు సీఎం,మంత్రులు కూడా మినహాయింపు కాదని స్పష్టం చేశారు. మీడియా ముందు మాట్లాడే సమయంలో నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా వ్యవహరించాలని హితవు పలికారు. పదేళ్ల పాలనలో జరిగిన అంశాలను ప్రజలు ఇంకా మరచిపోలేదని పేర్కొంటూ, హరీష్ రావు జిల్లాలో ఏదో ఒక ఆరోపణ చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో వారు ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దోపిడీలు, భూకబ్జాల అంశాలు ప్రజలకు ఇంకా గుర్తున్నాయని అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, మార్ఫింగ్ వీడియోల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు నెలలో 20వ తేదీ వరకు జీతాలు అందని పరిస్థితి ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. మల్లన్నసాగర్ విషయంలో ఎంత మంది రైతులపై కేసులు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో రఘునందన్ రావు ప్రజలకు చెప్పాలని అన్నారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, ఇప్పటికే ఉన్న ఉద్యోగాలపై కూడా ప్రభావం పడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉద్యమాలు ప్రారంభమవుతున్నాయని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మోదీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించడం ఖాయమని అన్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని, రాష్ట్రంలో అర్హత ఉన్న ఏ పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేదల పిల్లల భవిష్యత్తు కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడంతో పాటు విద్య,వైద్య రంగాలకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా పదవులు వస్తాయని, కార్యకర్తలు ఓపిక పట్టాలని సూచించారు. ఇది సీఎం మాట, తన మాట పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట అని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా పార్టీ క్యాడర్ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా,మండల కార్యవర్గ సభ్యులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# సమాచార హక్కు చట్టాన్ని నీరుగారుస్తున్న అధికారులపై కఠిన చర్యలకు పట్టు

- జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం దాఖలు.
- పాత కేంద్ర ప్రభుత్వ మెమోరాండంలను అడ్డం పెట్టుకుని సమాచారం ఎగనామం.
- ఉల్లంఘనలకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శులు, విస్తరణ అధికారులపై శాఖాపరమైన చర్యలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్.

**పోలవరం జిల్లా, రంపచోడవరం మండలం,ఆగస్టు 24(జనసంఘర్షణ):**

ఏజెన్సీ ప్రాంతంలో పారదర్శక పాలనకు తూట్లు పొడుస్తూ, సమాచార హక్కు చట్టం – 2005 (ఆర్టీఐ చట్టం) ను బేఖాతరు చేస్తున్న రంపచోడవరం, అడ్డతీగల, మారేడుమిల్లి మండలాలకు చెందిన పలువురు పంచాయతీ కార్యదర్శులు, ప్రజా సమాచార అధికారులపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) డిమాండ్ చేసింది. సోమవారం రంపచోడవరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో పోలవరం జిల్లా కలెక్టర్ కి,జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) కి ఆదివాసీ సంక్షేమ పరిషత్ బృందం నేరుగా కలిసి వినతిపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... రంపచోడవరం మండలానికి చెందిన బోలగొండ, బి.వెలమలకోట, పెదగెద్దాడ, వేములకొండ, ఫోక్స్ పేట గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మారేడుమిల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, అడ్డతీగల గ్రామ పంచాయతీ కార్యదర్శి, అడ్డతీగల మండల ప్రజా పరిషత్ విస్తరణ అధికారి (ఈఓ పీఆర్ అండ్ ఆర్డీ) ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగానే ఎగనామం పెడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. సమాచారాన్ని దాచడానికి అధికారులు చట్ట విరుద్ధమైన "అతి మేధావితనం" ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డీఓపీటీ (కేంద్ర పర్సనల్, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల మంత్రిత్వ శాఖ) 2009 నాటి పాత మెమోరాండం (నంబర్ 01/04/2009-ఐఆర్) ను అడ్డం పెట్టుకుని, "ఒక దరఖాస్తులో ఒకే అంశంపై సమాచారం అడగాలి, మీరు ఎక్కువ అంశాలు అడిగారు కాబట్టి ఇవ్వలేం" అంటూ బాధ్యతారాహిత్యంగా ఎండార్స్‌మెంట్లు ఇవ్వడం వారి అజ్ఞానానికి, అధికారుల అధికార దుర్వినియోగానికి నిదర్శనమని కుంజా శ్రీను ధ్వజమెత్తారు.



**ఏపీ రాష్ట్ర రూల్స్‌కు సంబంధం లేని పాత మెమోలతో బురిడీ!**

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డీఓపీటీ మెమోలు కేవలం కేంద్ర కార్యాలయాలకు మాత్రమే వర్తిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు 'ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు (రుసుము, ఖర్చుల క్రమబద్ధీకరణ) నియమాలు' మాత్రమే వర్తిస్తాయని స్పష్టం చేశారు. మన రాష్ట్ర నిబంధనలలో ఎక్కడా "ఒక దరఖాస్తులో ఒకే అంశం ఉండాలి" అనే నియమం లేదని తెలిపారు. ఒకవేళ కోరిన సమాచారం ఆ కార్యాలయంలో లభ్యం కాకపోతే, ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 6(3) ప్రకారం 5 రోజుల్లోగా సదరు దరఖాస్తును సమాచారం ఉన్న సంబంధిత కార్యాలయానికి బదిలీ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలా చేయకుండా తమ దగ్గర సమాచారం లేదనో, ఒకే అంశం అడగాలనో చట్టంలో లేని నిబంధనలను కొత్తగా సృష్టిస్తూ దరఖాస్తులను తిరస్కరించడం తీవ్రమైన చట్టాల ఉల్లంఘనేనని పేర్కొన్నారు.

**కఠినమైన శాఖాపరమైన చర్యలకు డిమాండ్:**

చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రజా ప్రయోజన సమాచారాన్ని దాస్తున్న అధికారులపై ఆంధ్రప్రదేశ్ సివిల్ సేవల ప్రవర్తనా నియమావళి (ఏపీ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్) ప్రకారం శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు (డిసిప్లినరీ యాక్షన్) తీసుకోవాలని, ఆర్టీఐ సెక్షన్ 20(1) కింద రోజుకు 250 రూపాయల చొప్పున జరిమానా విధించాలని మరియు సెక్షన్ 7(6) ప్రకారం కోరిన సమాచారాన్ని ఉచితంగా ఇప్పించాలని జిల్లా పాలనాధికారిని కోరినట్లు తెలిపారు. స్పందించని అధికారులపై రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించడమే కాకుండా ఏజెన్సీ స్థాయిలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్ (డి.భీమవరం), పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కర్రీ సుజాత మృతికి నివాళి

- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు.

**ములుగు జిల్లా, మంగపేట మండలం, ఆగస్టు 24(జనసంఘర్షణ):**



మంగపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కర్రీ నాగేంద్రబాబు, మాతృమూర్తి క్రీస్తుశేషులు కర్రీ సుజాత తెల్లవారుజామున మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కోడలు కుంజ కుసుమాంజలి సూర్య, రాజుపేట గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ,మనోధైర్యంతో ఉండాలని ఓదార్చి ధైర్యం చెప్పారు. కీర్తిశేషులు కర్రీ సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్ తండ్రి తోట వీరయ్య ఇటీవల కాలంలో మృతి చెందిన విషయం తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. ఈ పరామర్శలో పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు,ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్,అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,పార్టీ సీనియర్ నాయకులు,మహిళ నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూనవరం గోదావరి పడవ ప్రయాణికులు నుండి ప్రజాధనం దోపిడీ

- కలెక్టరేట్ ముందు ఆదివాసీ సంక్షేమ పరిషత్ నిరసన.
- పడవ ఫెర్రీ కాంట్రాక్టర్ బినామీ దందాపై సమగ్ర విచారణకు డిమాండ్.

**పోలవరం జిల్లా,కూనవరం మండలం,ఆగస్టు 24(జనసంఘర్షణ):**



కూనవరం-రుద్రంకోట గోదావరి నది దాటు పడవ (ఫెర్రీ) పాయింట్ వేలం పాట పేరుతో సాగుతున్న భారీ ఆర్థిక అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏ ఎస్ పి ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రంపచోడవరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక,పీజీ ఆర్ ఎస్, కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్లకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ పోలవరం జిల్లా అధ్యక్షులు కూర చిట్టి బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కూనవరం ప్రాంతంలో సామాన్య ఆదివాసీలను, ప్రయాణికులను నిలువునా దోపిడీ చేస్తున్న బినామీ పడవ ఫెర్రీ కాంట్రాక్టును తక్షణమే రద్దు చేసి, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కూనవరం-రుద్రంకోట మధ్య నడుస్తున్న పడవ ప్రయాణికుల వద్ద నుండి నిర్దేశించిన ప్రభుత్వ ధరల కంటే రెట్టింపు మొత్తంలో చార్జీలు వసూలు చేస్తూ కాంట్రాక్టర్ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని జిల్లా అధ్యక్షులు కూర చిట్టి బాబు ఆరోపించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం ఒక వ్యక్తికి రూపాయలు 50 చార్జీ ఉండగా రూపాయలు 100, ద్విచక్ర వాహనానికి రూపాయలు 50 స్థానే,రూపాయలు 100 చొప్పున అక్రమంగా దండుకుంటున్నారని మండిపడ్డారు. ఈ పడవ పాట కాంట్రాక్టు వెనుక అసలైన సూత్రధారి ఒక నాన్-ట్రైబల్ ప్రభుత్వ ఉద్యోగి అని, ఆదివాసీ చట్టాలు అయిన ఎల్ టీ ఆర్ , పేసా చట్టాలను తుంగలో తొక్కి ఆదివాసీ మహిళ పేరుతో రూ. 89.30 లక్షల భారీ మొత్తానికి బినామీగా పాట పారించి వెనుక ఉండి నడిపిస్తున్నారని పత్రికాముఖంగా బహిర్గతం చేశారు. ఈ దోపిడీ దందా అంతా స్థానిక పంచాయతీ అధికారుల కనుసన్నల్లోనే బహిరంగంగా సాగుతుండటం శోచనీయమని నాయకులు విమర్శించారు. ఫెర్రీ పాయింట్ వద్ద నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆమోదిత రేట్ల పట్టిక బోర్డును కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇదంతా అధికారులకు తెలిసే జరుగుతోందని, ఈ అక్రమ దోపిడీని ఎవరైనా ప్రయాణికులు ప్రశ్నిస్తే వారిపై కాంట్రాక్టర్ మనుషులు తీవ్రస్థాయిలో దురుసుగా ప్రవర్తిస్తూ, భయాందోళనలకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వేలేరుపాడు మండల పరిధిలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సంబంధించిన సుమారు రెండు కోట్ల రూపాయల పునరావాస పరిహారాన్ని స్వాహా చేసి సస్పెన్షన్‌కు గురైన సదరు నాన్-ట్రైబల్ ఉద్యోగి, ప్రస్తుతం ఈ ఫెర్రీ దందాకు అసలు యజమానిగా వ్యవహరించడం ఆదివాసీ ప్రాంతాల స్వయంపాలనకు తీవ్ర విఘాతమని వారు హెచ్చరించారు. ఈ అక్రమాలకు ఏజెంట్‌గా వాడుకుంటున్న ఆదివాసీ మహిళా కుటుంబం సంపాదించిన ఆస్తులపై తక్షణమే ఏసీబీ, సిబిసిఐడి లతో లోతుగా ఎంక్వైరీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని దోచుకుంటూ రాజ్యాంగబద్ధమైన ఆదివాసీ హక్కులను హరిస్తున్న ఈ కాంట్రాక్టును రద్దు చేసి, నిజమైన ఆదివాసీ సహకార సంఘాలకు ఈ ఫెర్రీ నిర్వహణ బాధ్యతలను అప్పగించకపోతే ఆదివాసీ సమాజాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కూర చిట్టి బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పీటా ప్రసాద్, గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.5 వేల జరిమాన

- పకడ్బందీగా దర్యాప్తు నిందితుడికి శిక్ష.
- నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి శ్రీనివాస రావు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)**




మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ మెదక్ జిల్లా న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందిన లక్ష్మణ్ సుమారు 14 ఏళ్ల క్రితం గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్వరిని వివాహం చేసుకుని ఇల్లరికం వచ్చాడు. వీరికి అభిలాష్, కార్తీక్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. మద్యానికి బానిసైన లక్ష్మణ్ తరచూ భార్య, కుటుంబ సభ్యులను వేధించడంతో 2023లో అతడిని ఇంటి నుంచి బయటకు పంపించారు. ఈ క్రమంలో 30.09.2025న లక్ష్మణ్ గడిపెద్దాపూర్‌కు వచ్చినట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. అదే రోజు రాత్రి పుట్టి ఆంజనేయులుతో కలిసి మద్యం సేవించాడు. అనంతరం మద్యం మత్తులో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో ఆంజనేయులు లక్ష్మణ్‌పై దాడి చేసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని బయట పడేసి అక్కడి నుంచి పరారయ్యాడు. మృతుడి భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శంకర్ 01.10.2025 న కేసు నమోదు చేశారు. అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి సమగ్ర దర్యాప్తు చేపట్టి సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితుడు పుట్టి ఆంజనేయులుకు జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ అర్షద్ సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
మంగళవారం
25 ఆగస్టు 2026

## చిరుతపులి చర్మం, గోర్లను అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తులు అరెస్ట్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఎస్ పి కార్యాలయం, ఆగష్టు 24(జనసంఘర్షణ):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిరుతపులి చర్మం, గోర్లను అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు వ్యక్తులను బూర్గంపహాడ్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఇ. నాగ బిక్షం, టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో తేది:24.08.2026 ఉదయం సమయంలో తాళ్లగొమ్మూరు గ్రామం అనిల్ అనే వ్యక్తి ఇంటి వద్ద, ఒక చిన్న బ్యాగ్‌తో అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు గత సంవత్సరం వేసవి కాలంలో చింతూరు మండలం గమ్మలకోట గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో గుంతలో పడిపోయి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్న చిరుతపులిని రాళ్లు, కర్రలు తో కొట్టి, భాణాలు విసిరి చంపినట్లు తెలిపారు. అనంతరం దాని చర్మం, గోర్లను తొలగించి, చర్మాన్ని ఎండబెట్టి, గోర్లను భద్రపరిచి ఉంచినట్లు వెల్లడించారు. తరువాత చిరుతపులి చర్మం, గోర్లను విక్రయించి డబ్బు సంపాదించాలని ప్రయత్నిస్తుండగా సారపాకకు చెందిన చల్లా అనిల్ కుమార్ అనే వ్యక్తి భూమిని కౌలుకు తీసుకునే వ్యవసాయం చేయుట కొరకు గమ్మలకోట గ్రామం,చింతూరు మండలం కు చెందిన కుంజా భద్రయ్య వద్దకు రాగా అతనిని సంప్రదించినట్లు తెలిపారు. అనిల్ కుమార్ కొనుగోలుదారులను సంప్రదించి విక్రయానికి సహకరిస్తానని చెప్పడంతో, కుంజ భద్రయ్య, కుంజా గంగరాజు, మడవి కన్నయ్య ముగ్గురు కలిసి చిరుతపులి చర్మం, గోర్లను ఒక చిన్న బ్యాగ్‌లో పెట్టుకుని తాళ్లగొమ్మూరులోని అనిల్ కుమార్ ఇంటికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో చిరుతపులి చర్మాన్ని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి చిరుతపులి చర్మం, (17) గోర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వివరాలను వెల్లడించారు.

**పట్టుబడిన ముద్దాయిల వివరాలు**

1. చల్లా అనిల్ కుమార్ తాళ్లగొమ్మూరు గ్రామం, సారపాక, బూర్గంపహాడ్ మండలం.
2. కుంజ భద్రయ్య గమ్మలకోట గ్రామం, చింతూరు మండలం, పోలవరం జిల్లా.
3. కుంజా గంగరాజు గమ్మలకోట గ్రామం, చింతూరు మండలం, పోలవరం జిల్లా.
4. మడవి కన్నయ్య గమ్మలకోట గ్రామం, చింతూరు మండలం,పోలవరం జిల్లా.

**పట్టుబడిన / స్వాధీనం చేసుకున్న ప్రాపర్టీ**

1.చిరుతపులి చర్మం -01-ఎండిన స్థితిలో ఉన్నది.
2.చిరుతపులి గోర్లు - 17
3.చిన్న బ్యాగ్ - 01 చిరుతపులి చర్మం, గోర్లను తరలించేందుకు ఉపయోగించినది.

ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్, ఎస్సైలు నాగ బిక్షం, ప్రవీణ్, సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ షాపులు, ల్యాబ్‌లను ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రతాప్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగష్టు 24(జనసంఘర్షణ):







చర్లలో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రతాప్ చర్లలోని మెడికల్ షాపులు, ల్యాబొరేటరీలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ షాపులు, ల్యాబ్‌లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ తేదీ, అనుమతులు, ఇతర అవసరమైన పత్రాలను పరిశీలించారు. ల్యాబొరేటరీలలో వివిధ రకాల రక్త పరీక్షలకు సంబంధించిన పరీక్షల రేట్లను ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని సూచించారు. మెడికల్ షాపులు, ల్యాబొరేటరీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలని నిర్వాహకులకు సూచించారు. చర్ల ప్రజలను ఉద్దేశించి డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హత కలిగిన వైద్యులు, అవసరమైన వైద్య సదుపాయాలు, మందులు, వివిధ రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు వీలైనంత వరకు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని, అవసరంలేని ప్రైవేట్ వైద్యంపై ఆధారపడి ఆర్థికంగా నష్టపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, మెడికల్ ఆఫీసర్ చర్ల, డిప్యూటీ డి ఇ ఏం ఓ నాగలక్ష్మి , హెల్త్ సూపర్వైజర్ కృష్ణయ్య, రామ్ ప్రసాద్ , ల్యాబ్ టెక్నీషియన్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రానికి తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం చిన్న చూపు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్రముపై కేంద్రం చిన్నచూపు చూస్తుందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హాఫిదుద్దీన్ ఒక్క ప్రకటనలో కేంద్రంపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్షే కాదని ప్రశ్నించరు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు సరికాదని విమర్శలు చేశారు. రాష్ట్రనికి పెట్టుబడులు తెచ్చే ప్రయత్నాలకు కేంద్రం సహకరించాలనిన్నరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్టానికి పెట్టుబడులు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టాల్సిన అమెరికా పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించడం తెలంగాణ పట్ల వివక్షకు నిదర్శనమని అన్నారు.సీఎంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం అమెరికాకు వెళ్లడం లేదని రాష్ట్ర నికి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంపారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలను పెంచడం కోసం వెళ్లారని యువతకు ఉద్యోగాలు కల్పించడం వంటి లక్ష్యాలతో పర్యటన చేపట్టాలని నిర్ణయించారని పేర్కొన్నారు. అలాంటి పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం బాధాకరమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటమే కేంద్రానికి సమస్యగా మారిందా?" ప్రశ్నించారు. గుజరాత్‌కు రాష్ట్రనికి ఒక్క న్యాయం. తెలంగాణకు మరో న్యాయమా? బగ్గుమన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు అనుమతులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి విషయంలో భిన్నంగా వ్యవహరించడం ఎందుకనిన్నరు.గుజరాత్ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు అనుమతి ఇచ్చి, తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటనకు అనుమతి నిరాకరించడంపై కేంద్రం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "దేశంలోని అన్ని రాష్ట్రాలు సమానమే. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రతి రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం సమాన దృష్టితో చూడాలి.రాజకీయ పార్టీలు వేరు కావచ్చు.. కానీ అభివృద్ధి విషయంలో వివక్ష ఉండకూడదు అని పేర్కొన్నారు.తెలంగాణ యువత అవకాశాలను అడ్డుకోవద్దు విదేశీ పెట్టుబడులు వస్తే కొత్త పరిశ్రమలు ఏర్పడతాయనిన్నరు.ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలను కేవలం రాజకీయ కోణంలో చూడటం తెలంగాణ అభివృద్ధి ప్రయోజనాలకు మంచిది కాదన్నారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు పరిశ్రమలను విస్తరించి ఉపాధి అవకాశాలను పెంచాలన్న ప్రభుత్వ సంకల్పానికి కేంద్రం సహకరించాలని కోరారు. రాష్టానికి రావాల్సిన పెట్టుబడులు, యువతకు రావాల్సిన అవకాశాలను అడ్డుకోవడమే"అని హాఫీజ్ మొల్సాబ్ వ్యాఖ్యానించారు. రాజకీయ విభేదాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, రాష్ట్ర అభివృద్ధి విషయానికి వచ్చేసరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలని సూచించారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెట్టుబడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం పెద్దమనసుతో వ్యవహరించాలని కోరారు. పార్లమెంట్‌లో కేంద్రాన్ని నిలదీయాలి ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిన అంశాన్ని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం పార్లమెంట్‌లో లేవనెత్తాలని హాఫీజ్ మొల్సాబ్ కోరారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ అంశంపై కేంద్రాన్ని



నిలదీస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.విదేశాంగ శాఖ ముఖ్యమంత్రి పర్యటనకు అనుమతి నిరాకరించడానికి అనుసరించిన ప్రమాణాలేమిటో కేంద్రం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రాల విషయంలో ఒకే విధమైన విధానం ఉండాలని,అధికారంలో ఉన్న పార్టీని బట్టి నిర్ణయాలు మారకూడదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని పెట్టుబడులు,పరిశ్రమలు, ఉపాధి అవకాశాల్లో దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలి.తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యనైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటాం అని హాఫీజ్ దుద్దీన్ స్పష్టం చేశారు.

## సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

కారేపల్లి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్




స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయిన, అటు ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాలు ఏర్పడి దశాబ్దాలు దాటుతున్న ఏజెన్సీ మండలంలో ఉన్న సింగరేణి మండలానికి ప్రభుత్వం నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రాజెక్టుల ద్వారా చుక్క నీరు రాలేదని సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు త్రాగునీరు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి సిపిఎం సీనియర్ నాయకులు, బాజు మల్లయి గూడెం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ కరపటి రాములు గారి 13వ వర్ధంతి సభ వజ్జా రామారావు అధ్యక్షతన జరగగా వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవిస్తున్న గిరిజన గిరిజనేతర పోడు వ్యవసాయ పేదలకు వర్షపు నీరు ఆ నీటితో నిండే చెరువులు,కుంటలు,బోర్లు, బావులు మినహా శాశ్వతమైన నీటి వనరులు లేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి మండలం పట్ల నిర్లక్ష్య వైఖరిని ఆవలంబిస్తున్నాయని విమర్శించారు. సింగరేణి మండలానికి సంబంధించిన మధ్యతరగతి పేద రైతుల భూములను సీతారామ ప్రాజెక్టు కాలువలకు ఇస్తున్నప్పటికీ 2013 భూ నిర్వాసితులు చట్టాన్ని అమలుపరిచే పద్ధతిలో లేవని ఆ కాలువ ద్వారా చుక్క నీరు కూడా సింగరేణి మండల భూములకు రావని గుట్టని దాటించకుండా ఈ కాలవుల గుండా నీరు ఎలా వెళ్తుందో ఎక్కడికి వెళ్తుందో ఈ ప్రాంత భూములకు నీళ్లు ఇవ్వకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా వైద్య సౌకర్యాలతో పాటు భూ సంబంధిత సమస్యలపై మరియు కరపటి రాములు గారు ప్రజా ప్రతినిధిగా కమ్యూనిస్టుగా అనేక సౌకర్యాలు పోరాటాల కల్పనలో ముందుండి ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరచి ప్రజా సమస్యలపై పోరాడటమే కరపటి రాములుకి ఇచ్చే నిజమైన నివాళి అని కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ,కొండబోయిన నాగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు,మండల కమిటీ సభ్యులు సురభాగ దనమ్మ యనమనగండ్ల రవి బాబు, శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, పార్టీ సభ్యులు షేర్ వెంకటేశ్వర్లు, బచ్చల బుజ్జమ్మ, బచ్చల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కరపటి రంబాయమ్మ, భారత లక్ష్మి, బజ్జల వంశీకృష్ణ, ధరావత్ సరిత, కరపటి రాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో తక్షణం సర్వేయర్‌ని నియమించాలి

- గ్రామ పంచాయతీ సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షురాలు సోయం నాగలక్ష్మి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగష్టు 24(జనసంఘర్షణ):




చర్ల స్థానిక ఎంపీడీఓ ప్రజావాణి కార్యక్రమంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయంలో తక్షణం సర్వేయర్‌నీ నియమించాలి అని ఉప్పరిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ సోయం నాగలక్ష్మి, మండలంలో ఇతర గ్రామ పంచాయతీల సర్పంచ్ లతో కలిసి స్థానిక అధికారులకు దరఖాస్తు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ఉన్న 26 గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున భూమి కొలతల సమస్యలు ల్యాండ్ సర్వేయర్ లేక పోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని, ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తక్షణం సర్వేయర్ ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం,ఆర్ కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవి, కేశవాపురం సర్పంచ్ కాపుల శారద, కలివేరు సర్పంచ్ తెల్లం లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గుంపెళ్లగూడెంలో ఘనంగా డాక్టర్ బాదావత్ రవి జన్మదిన వేడుకలు

కారేపల్లి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్



గుంపెళ్లగూడెం: మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బాదావత్ రవి జన్మదిన వేడుకలను సోమవారం గుంపెళ్లగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మిషన్ వాక్ సభ్యుడు సాయి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువత, పిల్లలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి డాక్టర్ రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డాక్టర్ బాదావత్ రవి మరెన్నో పుట్టినరోజులు ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. డాక్టర్ రవి జన్మదిన వేడుకలను గ్రామంలో ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల గుంపెళ్లగూడెం ప్రజలు మిషన్ వాక్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మిషన్ వాక్ సభ్యులు, చిన్నారులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు బానోత్ లక్ష్మణ్, భూక్యా సైదులు, బానోత్ అశోక్, వాంకుడోత్ వస్రం భూక్యా సొమ్లు, భూక్యా చిన్న, గూగులోత్ వీరబాబు, ఆంగోత్ సురేష్, గూగులోత్ ప్రసాద్, గూగులోత్ శ్యామ్, గూగులోతు అజయ్, గూగులోత్ ప్రవీణ్, బానోత్ ప్రవీణ్ లకవత్ చైతన్య, భూక్యా లాలూ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co